క్లుప్తంగా

తహసీల్దార్‌కు వినతి

కూసుమంచి: ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో నిర్వహించిన కుల గణన కుటుంబసర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ కోసం అటెండన్స్ సర్టిఫికెట్‌ను జారీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యాన మంగళవారం తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండవ నర్సయ్య, మండల అధ్యక్షుడు చిలకల శ్రీనివాసరావు, కోశాధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడిలో నాయకులు

నేలకొండపల్లి: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యాన ఢిల్లీలో మంగళవారం చేపట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెట్రిపోతుల అంజినితో పాటు కె.క్రాంతికుమార్, దేవరకొండ రాజీవ్‌గాంధీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులపై లాఠీచార్జ్ చేయగా తనకు గాయమైందని అంజిని ఫోన్‌లో తెలిపారు.

'బొమ్మ' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మంఅర్బన్: జేఎన్‌టీయూహెచ్ ప్రకటించిన ఫార్మసీ ఫలితాల్లో బొమ్మ కాలేజీ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించినట్లు కాలేజీ చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. మంగళవారం కాలేజీలో విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలేజీలో ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కలిపించేలా ఇన్‌ఫర్‌మేషన్ ఫార్మా కంపెనీ స్థాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యప్రసాద్, కార్యదర్శి ఉదారు శ్రీధర్, డైరెక్టర్ మాధవి, సహాయ కార్యదర్శి అనూష, ప్రిన్సిపాల్ డాక్టర్ వీబీ రావు, డీన్ కిరణ్‌జ్యోతి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో 'న్యూఇరా' విద్యార్థులు..

ఖమ్మం సహకారనగర్: ఇటీవల హైదరాబాద్‌లో ఎస్ఎస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ నిర్వహించిన ఓపెన్ స్టేట్ చాంపియన్‌షిప్–2025లో తమ పాఠశాల విద్యార్థి డి.లోహిత్‌అభిరామ్ గోల్డ్‌మెడల్ సాధించినట్లు న్యూ ఇరా పాఠశాల చైర్మన్ ఐవీ రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావులు తెలిపారు. అండర్–18 కేటగిరి 500 మీటర్ల పోటీలో ప్రతిభ చాటగా మంగళవారం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

కూసుమంచి: రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ బుధవారం కూసుమంచిలో సీపీఎం ఆధ్వర్యాన తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మంగళవారం కోరారు. ఈమేరకు సీపీఎం కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్ట్
వినోద	ఛావా, సలార్
సాయిరాం	పెళ్లి కాని ప్రసాద్
ఆదిత్య	కిస్ కిస్ కిస్సిక్, అరెస్ట్
శ్రీనివాస	సలార్, ఆఫీసర్ ఆన్ డ్యూటీ, తండేల్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	28		20
బెండకాయ	34	పాలకూర	4
పచ్చిమిర్చి	26		20
కాకర	38	చుక్కకూర	4
బీట్‌రూట్	24		20
బీర	54	తోటకూర	4
దొండ	34		20
పొట్లకాయ	34	గోంగూర	3
చిక్కుడు	84		20
గోరుచిక్కుడు	54	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		25
చామగడ్డ	54	పుదీన	1
క్యారెట్	34		20
క్యాప్సికం	48	-ఖమ్మం వ్యవసాయం	

ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం..

సాక్షి ఫోన్ ఇన్



- ఖాళీ స్థలాల్లో చెత్త తొలగించేలా నోటీసులు
- 'భగీరథ' పైపులైన్ లీకులకు మరమ్మతులు
- మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు
- 'సాక్షి' ఫోన్‌ఇన్‌లో ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలో 12 గ్రామపంచాయతీలతో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే కార్యాలయంలో తనను నేరుగా కలవచ్చని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరావు తెలిపారు. 'సాక్షి'ఆధ్వర్యాన మంగళవారం ఫోన్‌ఇన్ నిర్వహించగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలువురు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, వీధిలైట్లు, సైడ్ కాల్వల ఏర్పాటు, మిషన్ భగీరథ పైపులైన్ల లీకులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు రాకుండా తీసుకునే చర్యలు, ప్రభుత్వం తరఫున రావాల్సిన నిధులు, ఇతరాత్ర వివరాలపై ఆయన సమాధానాలిచ్చారు.

- **ఏదులాపురం చెరువు నీళ్లు వీధుల్లోకి రాకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**

– సతీష్‌కుమార్, ఏదులాపురం

జవాబు: గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడున్న సమస్యను పరిశీలిస్తాం. వీలైనంత త్వరలో చెరువు నీళ్లు రాకుండా చర్యలు చేపడతాం.

- **సీసీ రోడ్లు, వీధిలైట్లు, సైడు కాల్వలు ఎప్పుడు ఏర్పాటు చేయిస్తారు?**

– గడ్డం శ్రీనివాసరావు, ఆర్.ఎస్.నగర్, శ్రీనివాసరావు, ఆదిత్యనగర్, భ్రమరాంబ, ఆటోనగర్, కొండపల్లి మురళీకృష్ణ, ఆటోనగర్–2

జ: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్ నగర్ నుంచి శ్రీరామ్‌నగర్ వరకు సీసీ రోడ్లకు వరకు మరమ్మతులు చేపట్టి.. ఆదిత్యనగర్–2లో త్వరలో వీధి లైట్లు ఏర్పాటు చేస్తాం. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులను బట్టి సమస్యకు పరిష్కారం చూపుతాం. వరంగల్ క్రాస్‌రోడ్డు ఆటోనగర్‌లో సీసీ రోడ్లు కావాలని ఇప్పటికే వినతులు వచ్చాయి.

- **పారిశుద్ధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

– రాజశేఖర్, టీచర్స్‌కాలనీ, ఎ.గణేష్, కరుణగిరి

జ: టీచర్స్‌కాలనీలోని రోడ్డు నంబర్ 12, కరుణగిరిలోని పెట్రోల్‌బంక్ వెనకాల ఉన్న ఖాళీ ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇచ్చి అందులో పేరుకుపోయిన మురుగు, చెత్తచెదారాన్ని తొలగింపచేస్తాం. వీధీ దీపాలు ఏర్పాటు చేయిస్తాం. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటాం.

- **వేసవిలో తాగునీటి సమస్యను ఎలా అధిగమించబోతున్నారు?**

– నిమ్మలరాము, వరంగల్ క్రాస్‌రోడ్, అబ్దుల్ సత్తార్, శ్రీసిటి, శ్రీరంగం యాదగిరి, జలగంనగర్

జ: భారత్ పెట్రోలియం బంక్ వెనుక ఉన్న కాలనీలో బోరుకు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చేస్తాం. సీసీ రోడ్ల నిర్మాణానికి కొంత సమయం పడుతుంది. మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ లేనందున కొంత సమయం తీసుకుని సమస్యకు పరిష్కారం చూపిస్తాం. జలగంనగర్‌లో మిషన్‌భగీరథ పైపులైన్ వేయించి తాగునీరు అందిస్తాం. ప్రభుత్వం తరఫున మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కొంత సమయం పడుతుంది.

- **గత వర్షాకాలంలో కేబీఆర్ నగర్ మొత్తం నీటమునిగి పైపులైన్లకు లీకులు ఏర్పడ్డాయి. మరమ్మతులు ఎప్పుడు చేయిస్తారు?**

– వై.సురేష్‌కుమార్, కేబీఆర్ నగర్

జ: దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయిస్తాం. పైపులైన్ లీకేజీ సమస్యను అరికట్టి తాగునీటి సౌకర్యం కల్పిస్తాం.

- **కేజీబీవీ పాఠశాల వద్ద ప్రధాన రోడ్డుపై వెలసిన దుకాణాలపై ఎలాంటి చర్యలు చేపడతారు?**

– శ్రీనివాసరావు, నాయుడుపేట

జ: రోడ్డును ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తాం. ఈ స్థలాన్ని బాటసారులకు అందుబాటులోకి తెస్తాం.

- **నందనవనం కాలనీలో బోరు, వీధిదీపాలు, డస్ట్‌బిన్లు ఎప్పుడు ఏర్పాటు చేయిస్తారు?**

– చరణ్, నందనవనం

జ: కాలనీలో ప్రభుత్వం తరఫున కమ్యూనిటీ బోర్‌ను వేయిస్తాం. వీధిదీపాలు వెంటనే ఏర్పాటు చేయిస్తాం. చెత్త సేకరణకు సిబ్బంది రోజు విడిచి రోజు కాలనీకి వస్తారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

ఖమ్మం రావర్తినగర్: ప్రస్తుత సమాజంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందని, దీనిపై యువత అప్రమత్తంగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ప్రొఫెసర్ వై.వెంకయ్య అన్నారు. మంగళవారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన నిర్వహించిన రెడ్ రిబ్బన్ క్లబ్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాప్తి చెందే విధానాలతో పాటు వాటిని ఎలా అరికట్టాలో వివరించారు. అయితే దీని వ్యాప్తిని అరికట్టేందుకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పట్టణ, గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ.. వైరస్‌లు రాకుండా ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవడంతో పాటు ఆహార నియమాలు పాటించితే వ్యాధి ప్రబలకుండా ఉంటుందన్నారు. అనంతరం వివిధ కళాశాల నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వీ.రమణారావు, ఎన్ఎస్ఎస్ పీఓ వంశీ ప్రియ, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ పీఓలు వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని వైద్యానికి చేయూత

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని రిహాబ్ బుద్ద సెంటర్‌లో చికిత్స పొందుతున్న బోనకల్ మండలం రావినూతలకు చెందిన చేబ్రోలు భూపతిరావు – ఉష దంపతుల కుమార్తె యశ్వంతికి బిలీఫ్ ఆస్పత్రి బాధ్యులు రమాజ్యోతి చేయూతగా నిలిచారు. తొమ్మిదో తరగతి చదువుతున్న యశ్వంతి సమస్యను బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ద్వారా తెలుసుకున్న ఆమె మంగళవారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే, రాజస్థాన్ కమ్యూనిటీ బాధ్యులు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, శ్యామ్‌రాథోడ్, చావా కిరణ్, బోయినపల్లి చంద్రశేఖర్, అల్లిక అంజయ్య, ఆచంట కోటి, పిల్లలమర్రి వెంకట్, దీకొండ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

18 పశువుల స్వాధీనం

ఖమ్మంఅర్బన్: మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 18 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాష్ తెలిపారు. ఖమ్మంలో మంగళవారం చేపట్టిన వాహనాల తనిఖీల్లో అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈమేరకు బాధ్యులపై కేసు నమోదు చేసి పశువులను గోశాలకు తరలించినట్లు సీఐ తెలిపారు.

సీపీఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతం




మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ చంద్రమోహన్

ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన ఖమ్మం ఎంజీపీ డిగ్రీ మహిళా కళాశాలలో నిర్వహించిన సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ప్రారంభించగా..ఖమ్మంశ్రీరక్ష ఆస్పత్రి వైద్యులు మానస, హైదరాబాద్‌లోని ఎస్ ల్యాబ్స్ వైద్యుడు మేకా పనిభూషణ్‌లు కేన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈనేపథ్యాన గుండె పోటు వచ్చినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలో ట్రైనర్ డాక్టర్ నరసింహారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్, సొసైటీ సెక్రటరీ సూర్యప్రకాష్‌రావు, స్టేట్ ఎంసీ మెంబర్ సాధినేని జనార్దన్‌రావు, జి.నాగేశ్వరరావు, తాత రాఘవయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగిపై తిరగబడిన వారిపై కేసు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలో విద్యుత్ శాఖ ఉద్యోగిపై తిరగబడిన ఇద్దరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘునాథపాలెం లైన్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రసాద్ విధుల్లో భాగంగా జి.నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి బిల్లు చెల్లించకపోవడంతో కనెక్షన్ తొలగించాడు. అలాగే, పంతులు అనే వ్యక్తి అక్రమంగా విద్యుత్ వాడుతుండగా తొలగించడంతో వారిద్దరు నాగేశ్వరరావుపై తిరగబడ్డారు. ఈమేరకు విధులకు ఆటంకం కలిగించారన్న ఫిర్యాదుతో వారిపై కేసు నమోదైంది.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

ఖమ్మం మామిళ్లగూడెం: భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని బీఎస్పీ రాష్ట్ర నాయకుడు మంద ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మళ్లీ మనువాదం అమలైతే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు సమాజంలో చదువుకోవడానికి అవకాశం ఉండదన్నారు. గ్రామ గ్రామాన బహుజన మహనీయుల సిద్ధాంతాలను బోధిస్తూ, కార్యకర్తలను తయారు చేయాలని అన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకూ సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్‌లు ఎం.పుల్లయ్య, అయితగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, ఉపేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపంగు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి బి. ఉపేందర్, రమేష్‌యాదవ్, గంధం వంశీ, మట్టి నాగేశ్వరరావు, ఆధురి కోటయ్య, పూలే, బాలరాజు, వీరభద్రం, రామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు

నేలకొండపల్లి: ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న వారిపై పోలీసులు దౌర్జన్యం చేయడం దారుణమని మండిపడ్డారు. కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బానోత్ విజయ, గార్లపాటి జ్యోతి, సూరేపల్లి జ్యోతి, శైలజ, ప్రమీలా, విజయ, రమణ, అరుణ, సీఐటీయూ మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, కే.వీ.చారి, సీపీఎం మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దీపికల ముందస్తు అరెస్ట్

నేలకొండపల్లి: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు వెళ్లకుండా మంగళవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామ దీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు గుత్తికొండ రాణి, రమాదేవి, రేణుక, రూప తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో మైనర్ బాలిక నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి ఇంత వరకూ రిమాండ్ చేయలేదని, దీనిపై ఎస్సీ, ఎస్టీ, మానవ, మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి, ఉపాధ్యక్షురాలు జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రేమ పేరుతో మోసం చేసి నగ్నంగా ఆమె ఫొటోలు, వీడియోలు తీసి పెళ్లికి నిరాకరిస్తున్న నిందితుడితో పాటు తల్లిదండ్రులను సైతం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యాన దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

మాజీ వీఆర్ఓ మృతి

నేలకొండపల్లి: మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన చెరువు సీతారామారావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దీంతో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాయకులు చెరువు నరసింహారావు, కమదన ప్రవీణ్, పెడెల్లి సిద్ధయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

త్రీటౌన్ అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న సలామ్

ఖమ్మం మామిళ్లగూడెం: అభివృద్ధి చెందుతున్న నగరంలో ఎక్కువ కార్మిక వర్గం నివసించే టీటౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మహమ్మద్ సలామ్ ఆరోపించారు. మంగళవారం సీపీఐ నియోజకవర్గ సమితి సభ్యుడు భూక్య రవీందర్ అధ్యక్షతన ఖమ్మం డాబాలబజార్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ పోరాట ఫలితంగానే నగరంలో మూతపడిన రైల్వే మధ్య గేటు తెరుచుకుందన్నారు. కాల్వొడ్డు శివాలయం నుంచి వ్యవసాయ మార్కెట్ వరకు మిర్చి, పత్తి వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్న నేపథ్యాన హిందూ శ్మశానవాటిక బైపాస్ నుంచి మార్కెట్ వరకు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. కరకట్ట నిర్మాణంలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జెట్టి కృష్ణయ్య, బొల్లెపల్లి సత్యనారాయణ, బాలకృష్ణ, నామా విజయ్‌కుమార్, చిర్రా వెంకన్న, ఉడతా అశోక్, వల్లెపు లింగయ్య, డోన్ వాన్ సురేష్, లింగయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం ఉద్యమిస్తాం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తెలిపారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పార్టీ ఆధ్వర్యాన ర్యాలీ తీసి ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మాణిక్‌రావుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నమ్మించి ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, రచ్చా నరసింహారావు, కే.వీ.రెడ్డి, ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, ఎడ్ల తిరపరావు, దండా సూర్యనారాయణ, అప్పారావు, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కృషి చేస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తూ, భవిష్యత్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, మొత్తం మూడు లక్షల మందిలో కేవలం రెండు లక్షల మందికే మాఫీ చేసిందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లిక అంజయ్య, కుమిలి శ్రీనివాస్, వెంకటనారాయణ యాదవ్, ఆర్‌వీఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భావోద్వేగ అక్షర రూపమే శుక్లా కవిత్వం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసేన్

ఖమ్మం సహకారనగర్: సామాన్యుడి భావోద్వేగాల అక్షర రూపమే జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత వినోద్‌కుమార్ శుక్లా కవిత్వమని కేంద్రం సాహిత్య అకాడమీ, తెలుగు విభాగ జనరల్ కౌన్సిల్ సభ్యుడు, కవి, విమర్శకులు ప్రసేన్ అన్నారు. మంగళవారం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో లిటరరీ కమిటీ, హిందీ విభాగం, బుక్ రీడర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన జ్ఞానపీఠం 2025 సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ శుక్లా రచనా శైలిని, కవిత్వ విభిన్నతని విద్యార్థులకు పరిచయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి, హిందీ అధ్యాపకులు గౌస్ షేక్, లిటరరీ కమిటీ కన్వీనర్ సీతారాం, సభ్యులు కె.రవికుమార్, ఎం.వీ.రమణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న శివరామకృష్ణ, ఇమామ్

తిరుమలాయపాలెం: మండలంలోని జింకలగూడెంలో రంజాన్‌ను పురస్కరించుకుని హల్ హజ్ మదర్ సాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యాన పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి చైర్మన్ సయ్యద్ ఇమామ్ మంగళవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.. ఇమామ్ తన తండ్రి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, ట్రస్ట్ సభ్యులు వీరారెడ్డి, సయ్యద్ సైదా, మాజీ సర్పంచ్ కరీంసిలార్, గ్రామ పెద్దలు షేక్ ఇమామ్, షేక్ ఖాసీంరజ్వి, షేక్ చందు, షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

నేడు హజ్రత్ పీర్ గైబ్‌షావలీ ఉర్సు



శుక్రవారపేటలోని పీర్ గైబ్‌షావలీ దర్గా

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం శుక్రవారపేటలోని పురాతనమైన హజ్రత్ సయ్యద్ పీర్ గైబ్‌షా వలీ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. గత 33ఏళ్లుగా మత సామరస్యానికి ప్రతీకగా ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఏటా రంజాన్ మాసం 25 రోజున ఉత్సవాలు నిర్వహిస్తుండగా, ఈసారి బుధవారం జరగనున్నాయి. ఈమేరకు తుమ్మలగడ్డలోని దర్గా సేవకులు తాజ్ బాబా ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం గంధం, చాదర్, జెండాలు, పంఖా, ఘోడా, ఖందిల్‌ను ఊరేగింపుగా తీసుకొస్తారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తాజ్‌బాబా కోరారు.

బొడ్రాయి ధ్వంసం కావడంతో ఆందోళన



దెబ్బతిన్న బొడ్రాయి వద్ద గ్రామస్తులు

నేలకొండపల్లి: రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా వాహనం తాకడంతో బొడ్రాయి ధ్వంసమైన ఘటన వివాదానికి దారితీసింది. మండలంలోని రాయగూడెంలో సీసీ రోడ్లు వేస్తుండగా ఐజాక్ మిషన్ తాకడంతో బొడ్రాయి దెబ్బతింది. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మిషన్‌ను అడ్డుకున్నారు. ఈ విషయమై కాంట్రాక్టర్ ఫిర్యాదు చేయగా మంగళవారం పోలీసులు చేరుకుని విచారించారు. ఈ సమయాన గ్రామస్తులు పెద్దసంఖ్యలో వచ్చి వాగ్వాదానికి దిగారు. సమస్యను చర్చించి అందరి అంగీకారం పొందే వరకు ఐజాక్ మిషన్ వదిలేది లేదని తేల్చిచెప్పగా పోలీసులు వెనుదిరిగారు. మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, వివిధ పార్టీల నాయకులు బోయిన బలరాం, తీగ రమణయ్య, బోయిన వేణు, వెన్న బోయిన శ్రీనివాసరావు, సూరేపల్లి రామారావు, షేక్ హుస్సేన్, తీగ రాములు, నాగబ్రహ్మం, వెంకటేష్, వేణు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.